808) ఆహిరి

ప॥ లలిత లావణ్య విలాసముతోడ । నెలత ధన్యతగలిగె నేటితోడ ॥

చ॥ కుప్పలుగా మైననలుకొన్న కస్తూరితోడ । తొప్పదోగెడి చెమతతోడ ।
అప్పుడటు శశిరేఖలైన చనుగవతోడ । దప్పిదేరెడి మోముదమ్మితోడ ॥

చ॥ కులుకు గబరీభారము కుంతలంబులతోడ । తొలగదోయని ప్రేమతోడ ।
మొలకనవ్వులు దొలకుముద్దు జూపులతోడ । పులకలు పొడవైన పొలుపుతోడ ॥

చ॥ తిరువేంకటాచలాధిపుని మన్ననతోడ । సరిలేని దివ్యవాసనలతోడ ।
పతికించరాని అరవిరిభావముతోడ । సిరి దొలంకెడి చిన్ని సిగ్గులతోడ ॥